Sakshi

Dt- 16/05/17.

# త్వరలో మెట్రో పరుగులు



సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

రాయదుర్గం : త్వరలో అమల్లోకి రానున్న మెట్రో స్మార్ట్ కార్డుతో మెట్రో రైలుటిక్కెట్ల కొనుగోలుతోపాటు నిత్యావసరాల కొనుగోలు, ఇతర అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉంటుందని హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. త్వరలో మియాపూర్-ఎస్.ఆర్.నగర్ రూట్లో తొలిదశ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ టెక్నాలజీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'మాస్ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ ఫర్ మెట్రోపాలిటన్ సిటీస్' అనే అంశంపై ఆయన ఉపన్యసించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, వికలాంగులు, అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ నిర్మాణం జరుగుతోందన్నారు. మియాపూర్-ఎల్బీనగర్, జూబ్లీ స్టేషన్- ఫలక్‌నామ, నాగోల్- రాయదుర్గం వరకు మూడు కారిడార్లలో మెట్రో నిర్మాణం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ మాజీ అధ్యక్షులు జీఎల్ రావు, ఎస్కీ మేనేజ్‌మెంట్ హెడ్ కెప్టెన్ బీఎస్ ఫిలోరా, జగదీష్ పాల్గొన్నారు.